ప్రజల మాట ప్రగతి బాట

# తుంగతుర్తి నియోజకవర్గం

## అభివృద్ధిని గడపగడపకూ వివరించాలి

నూతనకల్, అక్టోబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ వెళ్లి వివరించి బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బిక్కుమళ్ల, మాచనపల్లి, లింగంపల్లి, అల్లునూరు, బిక్కుమళ్ల గ్రామాల్లో ఈ 29న తిరుమలగిరిలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మున్న మల్లయ్య, బత్తులసాయిల్, గంగయ్య, సత్తయ్య, లింగయ్య, నాగేశ్, ఎర్రయ్య, కోటేశ్, జాన్, రవి, వెంకన్న పాల్గొన్నారు.

## బేడ బుడిగ జంగాలకు ప్రాధాన్యం కల్పించాలి

- తెలంగాణ బేడ బుడిగ జంగాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు వెంకన్న



సమావేశంలో బేడ బుడిగ జంగాల ఐక్యతను తెలుపుతున్న నాయకులు

బొడ్రాయిబజార్, అక్టోబర్ 22 : స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు దాటినా బేడ బుడిగ జంగాలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారికి అభివృద్ధి, సంక్షేమంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ బేడ బుడిగ జంగాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు బాణాల వెంకన్న అన్నారు. ఆదివారం స్థానిక గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన బేడ బుడిగ జంగాల జేఏసీ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటికి సంచార జాతులుగా జీవనం సాగిస్తున్న తమకు ప్రభుత్వాలు తగిన ప్రాతినిధ్యం ఇచ్చి గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యువజన నాయకుడు నిడుగొండ రామచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల రాంబాబు, నాయకులు సిరుపాటి లచ్చిరాం, వెంకటరత్నం, వానరాశి వెంకన్న, రెవెల్లి లింగయ్య, రేవల్లి సైదులు, కడమంచి సంజీవ, ప్రభాకర్, పురాణపు లింగయ్య, పర్వతం నాగార్జున, హస్తం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## 29 నుంచి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు




ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బొడ్రాయిబజార్, అక్టోబర్ 22 : ఈ నెల 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర రెండో మహా సభలను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ కమిటీ సభ్యులు రూపాని వివేకానంద, తాళ్ల సైదులు, పల్స రాజు, లింగయ్య, వెంకట్‌రెడ్డి, వెంకన్న, కప్పల రాము పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



వెంకటేశ్వర్లు

మోత్కూరు, అక్టోబర్ 22 : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడిగా మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న ఆదివారం వెంకటేశ్వర్లుకు నియామకపత్రం అందజేశారు.

## దుర్గమ్మకు పూజలు

బొడ్రాయిబజార్, అక్టోబర్ 22 : జిల్లా కేంద్రంలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన దుర్గామాతా మండపాల వద్ద ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. 9వ వార్డులోని ఎన్టీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు దుర్గయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీకా వికటించి బాలుడు మృతి

మద్దిరాల, అక్టోబర్ 22 : టీకా వికటించి బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల కేంద్రంలో శనివారం రాత్రి జరిగింది. బాలుడు తల్లి స్వప్న తెలిపిన వివరాల ప్రకారం.. బాబుకు రెండు నెలల పది రోజులు పూర్తి కావడంతో రెండో టీకా వేయాలని ఏఎన్ఎం ఫోన్ చేయగా బాలుడిని తీసుకెళ్లాం. వారు టీకా వేసి పంపించారు. జ్వరం వస్తే పారాసిటమాల్ తాపించాల్సిందిగా సిరఫ్ ఇచ్చారు. సాయంత్రం తీవ్ర జ్వరం రావడంతో బాబుకు సిరఫ్ పోశాం. అయినా తగ్గలేదు. తిరిగి వారికే ఫోన్ చేయగా ఎలాంటి స్పందన లేదు. దాంతో స్థానికంగా ఉండే ప్రైవేట్ వైద్యుడి వద్దకు తీసుకువెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించాడు. ఈ విషయమై నూతనకల్ ప్రభుత్వ వైద్యురాలు అశ్రితరెడ్డిని వివరణ కోరగా.. శనివారం నలుగురు పిల్లలకు టీకాలు వేశాం. ఎవరికి ఎలాంటి సమస్య రాలేదు. ఈ బాలుడికే ఇలా జరుగడం దురదృష్టకరం. ఇంతకు ముందు ఏమైనా అనారోగ్య సమస్యలు ఉండవచ్చని తెలిపారు.

# పల్లె ప్రగతితో మారిన ఏపూర్‌తండా రూపురేఖలు

- రూ.3 కోట్లతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు
- సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఆత్మకూర్(ఎస్), అక్టోబర్ 22 : గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఏపూర్ తండా ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నది. ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో ఏపూర్‌తండా రూపురేఖలు మారిపోయాయి. అభివృద్ధి, పచ్చదనం, శుభ్రతలో ప్రగతి పథంలో పరుగులు తీస్తుంది. ఇప్పటికే కోట్ల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టారు. పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ యార్డు, వైకుంఠ ధామం, నర్సరీ, ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, చెత్త సేకరణకు ట్రాక్టరు కొనుగోలు చేసి చెత్త రహిత గ్రామంగా తీర్చిదిదుతున్నారు. ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీళ్లు పోసి పచ్చదనం పెంపొందిస్తున్నారు.




వైకుంఠ ధామం

### చేపట్టిన అభివృద్ధి పనులు..

- రూ.4.8 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్ల నిర్మాణం
- రూ.20 లక్షలతోఎస్‌డీఎఫ్ సీసీ రోడ్లు
- రూ.10.80 లక్షలతో వైకుంఠ ధామం
- రూ.15 లక్షలతో సీఎం ఎస్‌డీఎఫ్ రోడ్లు
- రూ.25 వేలతో డంపింగ్ యార్డ్
- రూ.9.2 లక్షలతో విద్యుత్ శాఖ నిర్మాణాలు, పనులు
- రూ.8.6 లక్షలతో తెలంగాణకు హరిత హారం



ఓవర్ హెడ్ ట్యాంక్

### సంక్షేమ పథకాలు..

- ఆసరా ఫించన్లు 69 మందికి రూ.22.2 లక్షలు
- 9 మందికి రూ.7.7 లక్షలతో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్
- కేసీఆర్ కిట్లు ఐదుగురికి రూ.62 వేలు
- రైతు బంధు పథకంలో 1,190 మందికి రూ.1.73 కోట్లు పంపిణి
- 89 మందికి రూ.42.61లక్షలతో రైతు రుణ మాఫీ
- ఇద్దరికి రైతు బీమా రూ.10 లక్షలు
- రూ.72 లక్షలతో 16 స్వయం సహాయక సంఘాలకు రుణాలు
- 32 మందికి రూ.3.8 లక్షలతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం
- షెడ్యుల్ తెగల కార్యచరణ ప్రణాళిక రుణాలు ఇద్దరికి రూ.3 లక్షలు

### మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి

పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ఏపూర్‌తండా రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో తండాలో అన్ని పనులు విడుతల వారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తండాల దశ మారింది. తండాలోని సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నాం.

– వాంకుడోతు అంబాలీ, సర్పంచ్, ఏపూర్‌తండా





ఆత్మకూరు(ఎం)లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భానుప్రకాశ్

## ఆలేరులో గొంగిడి సునీత గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భానుప్రకాశ్

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 22 : ఆలేరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాంబోజు భానుప్రకాశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారన్నారు. ఇప్పటికే దేశంలో ఎక్కడాలేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రజాసంక్షేమ పథకాలను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, రానున్న రోజుల్లో రూ.400లకే గ్యాస్ సిలిండర్, పింఛన్లు, రైతుబంధు పెంపు, పేద మహిళలకు నెలకు రూ.3వేలు, తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రూ.5లక్షల బీమా అందజేస్తామని ప్రకటించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సమావేశంలో రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కొరె భిక్షపతి, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ మేడి రామనర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేశం, కురుమ సంఘం అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు, సీనియర్ నాయకులు పరకాల నర్సయ్యగౌడ్, యువజన విభాగం నాయకులు నర్సింహ పాల్గొన్నారు.



జాలలో ఓటు అభ్యర్థిస్తున్న మదర్ డెయిరీ డైరెక్టర్ రాంరెడ్డి

## గొంగిడి సునీతను మరోసారి ఆశీర్వదించాలి

- మదర్ డెయిరీ డైరెక్టర్ రాంరెడ్డి

రాజాపేట, సెప్టెంబర్ 22 : బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశ్వీదించి గెలిపించాలని మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, సర్పంచ్ గుంటి మధసూదన్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని జాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి, నాయకులు ఠాకూర్ బీకంసింగ్, కొన్యాల పరమేశ్వర్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.